# యార్లగడ్డ వెంకట్రావు చేతుల మీదుగా వరద బాధిత

# జర్నలిస్టులకు చేయూత





**హనుమాన్ జంక్షన్–నవభూమి:** బుడమేరు వరదల్లో సర్వసం కోల్పోయిన విలేకరులు పులి శ్రీనివాసరావు, సుంకర నివాస్, భూక్య రాజకుమార్లకు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు చేతుల మీదుగా ఏపీయుడబ్లుయుజే ఆధ్వర్యంలో సాయం అందచేశారు. మంగళవారం సాయంత్రం గన్నవరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పుణ్యాచారిటీస్ చైర్మన్ జాస్తి పణి భూషణ్ కుమార్ సహకారంతో రూ.5వేలు, కమ్మ వారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వంట సామాగ్రి, బట్టలు, దుప్పట్లు బాధిత జర్నలిస్ట్ లు ముగ్గురి కి అందచేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు దాతలు ముందుకు వచ్చి బాధితులకు సహాయం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శి మున్నంగి నిరీక్షణ రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ధనియాల అప్పారావు, గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు కలపాల కరుణాకర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు గోవాడ సునీల్ కుమార్, అక్కినేని పణింద్ర, ధరావతు హరికృష్ణ, ధరావతు రాజగోపాల్, దావులూరి దయాకర్, ముళ్ళపాటి చంద్ర కిరణ్, రేమల్లె రాజేష్, చాగంటి పాటి వెంకటేశ్వరరావు కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ తదితర విలేకరులు పాల్గొన్నారు.




## 19న ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన

# అధ్యక్షుడిగా షేక్ సైదా

- ◆ జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి
- ◆ హాజరుకానున్న రాష్ట్ర కాంగ్రెస్ అగ్ర నేతలు ◆ డీసీసీ అధ్యక్షులు షేక్ సైదా



**ఒంగోలు, సెప్టెంబర్ 17 (నవభూమి)** ఈనెల 19న గురువారం ఉదయం 10 గంటలకు ప్రకాశం డీసీసీ నూతన అధ్యక్షునిగా ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ఆశీస్సులతో తాను ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు షేక్ సైదా తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఏఐసిసి సిడబ్ల్యుసి , పూర్వ పిసిసి అధ్యక్షులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి మాజీ కేంద్ర మంత్రివర్యులు జెడి శీలం, మాజీ రాజ్యసభ సభ్యులు రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్ రెడ్డి తులసి రెడ్డి, మాజీ శాసనసభ్యులు , రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ మస్తాన్వలి, మాజీ శాసనసభ్యులు బాపట్ల జిల్లా డిసిసి అధ్యక్షులు ఆమంచి కృష్ణమోహన్, ఏపీ సీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, నంద్యాల జిల్లా టిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్, ఏపీ సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇదా సుధాకర్ రెడ్డి, ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తుర్కపల్లి నాగలక్ష్మి, అలాగే రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు పాల్గొంటారని సైదా తెలిపారు జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలు నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సైదా కోరారు. కార్యక్రమం వివరాలు 19వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ఒంగోలు లాయర్ పేట లోని సాయిబాబా గుడి వద్ద గల టంగుటూరి ప్రకాశం పంతులు గారి విగ్రహం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి 11 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం సభ జరగనున్నట్లు సైదా తెలిపారు.

# కావలి రైల్వే ప్లాట్‌ఫారమ్‌పై బైకు పార్కింగ్‌కి ఫ్రీ!??

- ■ రైల్వేస్టేషన్ బయట బైక్ పార్కింగ్ కి ఫీజు తప్పనిసరి!?
- ■ రైల్వే ట్రాక్ లేని ఫ్లాట్ ఫామ్‌పై పెట్టిన బైకులపై పోలీసులు హల్చల్

**కావలి–నవభూమి :** రైల్వే స్టేషన్ లోపల ప్లాట్‌ఫారమ్ పై పార్సిల్ విభాగానికి దగ్గరగా పార్కింగ్ చేసి వున్న ద్విచక్ర వాహనాలను చూసి కొందరు పార్కింగ్ ఫీజు భారీస్థాయిలో వుంటుందని ఊహించుకున్నారు. స్టేషన్ బైటే ముక్కుపిండి వసూల్ చేస్తుంటే స్టేషన్ ఫ్లాట్ ఫామ్ పై ఏ స్థాయిలో ఉంటుందోలే అని అనుకున్న ప్రయాణికులకు అసలు విషయం తెలియగానే షాక్ కు గురైనారు. తీరా ఆరా తీస్తే అక్కడ పార్కింగ్ చేసే వాహనాలకు ఎటువంటి ఫీజు లేదని తెలిసే సరికి వాళ్ళ ఆనందానికి హద్దులు లేవు. నమ్మలేని మరికొందరు పార్సీలు కొరకు బుక్ చేసుకున్న వాహనాలేమో అని అనుమానం వచ్చి ఆరా తీస్తే పార్సీలు కొరకు కాదు ప్రతిరోజూ ఉదయం పార్కింగ్ చేసుకుని, మధ్యాహ్నం లేదా సాయంత్రానికి ఎవరి వాహనం వాళ్ళు తీసుకెళుతున్నారని తెలిసిందట. అది తెలిసిన వారు బైట పార్కింగ్ లో బైకులకు ఫీజు అధికంగా వసూలు చేస్తున్నారని లోపల ప్లాట్‌ఫారమ్ పై ఫ్రీ గనుక అక్కడ పెట్టుకోవాలని వెళుతుంటే వెళ్ళనీయకుండా ఎవరో ఒకరు ఆపుతున్నారట. ఈ మతలబు ఏమిటో అర్ధం కావడం లేదని కొందరు ఆవేదన చెందుతున్నారు. లోపల ప్లాట్‌ఫారమ్ పైన పార్సిల్ సర్వీసు, దాని పక్కనే ప్రయాణికుల విశ్రాంతి గదులు, వాటికి ఎదురుగా ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేస్తారు గనుక ఇక్కడ పార్కింగ్ చేసిన బైకులకు ఫుల్ హై సెక్యూరిటీ, ఏ బైక్ పోదు అని గట్టి నమ్మకం కలిగింది. అయితే ఫ్రీ అని చెప్పి రైల్వే సిబ్బంది తెలియనట్లు వాహనదారుల దగ్గర నుండి పార్కింగ్ చేసినందుకు లంచాల రూపంలో వసూళ్ళు చేసుకుంటున్నారా అని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క రైల్వే పోలీసులు (ఆర్పిఎఫ్) మరో ఫ్లాట్ ఫామ్ కాని ఫ్లాట్ ఫామ్ పై ట్రాక్ లేని ఫ్లాట్ ఫామ్ పై పార్క్ చేస్తున్న బైక్ తాళాలను బలవంతంగా లాగేసు కుంటున్నారు. ఎందుకు అని అడిగితే ఇక్కడ బండ్లు పార్కింగ్ చేయకూడదు. ఇక్కడ పెడుతుంటే బైక్ లు పోతున్నాయి. అందుకే మీకు బుద్ధి రావాలని బైక్ కీస్ తీసుకున్నామని ఆర్పిఎఫ్ సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ఎటువంటి హెచ్చరిక బోర్డులు పెట్టకుండా, మెయిన్ ఫ్లాట్ ఫామ్ పై చర్యలు తీసుకోకుండా ఈ ఫ్లాట్ ఫామ్ పై ఆర్పీ ఎఫ్ కు ఉన్న శ్రద్ధ పై ప్రయాణికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది మన కావలి రైల్వే స్టేషన్లో ప్రయాణికుల బైక్ ల పార్కింగ్ పరిస్థితి.





రైల్వేస్టేషన్ లోపల ప్లాట్‌ఫారమ్ పై పార్కింగ్ చేస్తే వాహనాలకు మంచి సెక్యూరిటీ వుంటుందని ఇతరుల వాహనాలను కూడా ఇదే ఫ్లాట్ ఫామ్ పై పార్కింగ్ చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ప్రయాణికులు అధికారులను కోరుచున్నారు.



## విజయవాడ వరద బాధితులు అండగా ఐదు లక్షలు విరాళం రాష్ట్ర తెలుగు యువత సాయిరాం



**అమలాపురం (నవభూమి)** వరద బాధితుల సహాయార్థం తన వంతుగా రూ. 5 లక్షల విరాళంకు సంబంధించిన చెక్కును విజయవాడలో మంగళవారం రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ అందజేసిన అమలాపురం నియోజవర్గం తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్ ను అభినందించిన లోకేష్ త్వరలో అమలాపురం అభివృద్ధి పనుల ఎమ్మెల్యేల ఆనందరావుతో సమీక్ష చేస్తానని సాయిరాంకు తెలియజేశారు

## కంటిచూపు కోల్పోయిన ఆటోడ్రైవర్ కు 6000 ఆర్ధిక సహాయం

**ఎటపాక నవభూమి న్యూస్** భద్రాచలం జగదీష్ కాలనీకి చెందిన పోలిశెట్టి సురేష్ వృత్తిరీత్యా ఆటో డ్రైవర్,ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న తరుణంలో, అతనికి షుగర్ అదుపులో లేకపోవడం వల్లన కళ్ళ నర్రాలు దెబ్బ తిని అతనికి రెండు కళ్ళు కనబడకుండా పోయినవి. సురేష్ కు ఒక అబ్బాయి,ఒక అమ్మాయి, కుటుంబ పోషణ కష్టంగా మారడంతో, సురేష్ పరిస్థితి తెలుసుకున్న భద్రాచలం ఆటో జేఏసీ శంకర్ మరియు కాకాని సురేష్ లు, ఆ కుటుంబానికి సహాయం చేయటం తో పాటుగా వైద్య సహాయం కోసం డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కి విషయం చెప్పగా అతనికి కచ్చితంగా ఏదో ఒక సహాయం చేస్తాననిముందుకు రావడం జరిగింది.ఆటో యూనియన్ జేఏసీ మరియు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ఇద్దరూ కలిసి 75 కేజీల బియ్యం మరియు 6000 రూపాయలను ఆర్ధిక సహాయంగా అందజేయడం జరిగింది. డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మరియు సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి గారు అతనికి మనోధైర్యాన్ని ఇవ్వడం పాటుగా,చూపు కోల్పోయిన కూడా ఎంతో మంది క్రీడల్లో రాణించి, పారా ఒలింపిక్స్ లో కూడా గోల్డ్ మెడల్స్ సాధించారాని గుర్తు చేస్తూ,వారిని స్ఫూర్తిగా తీసుకుని తను కూడా క్రీడల్లో రాణించాలని,తన సొంత సిటీ స్టైల్ జిమ్ లో ఉచితంగా శారీర దారుధ్యం కోసం శిక్షణ ఇస్తానని తెలిపారు.అలాగే భద్రాచలం ఏమ్మెల్యే దృష్టికి విషయం తీసుకుని వచ్చి ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందించే విధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్,ఆటో యూనియన్ జేఏసీ మర్మం శంకర్, కాకాని సురేష్, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి పాల్గొన్నారు.



## ప్రజలందరికీ ఇల్లు

# మన భాధ్యత

◆ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర






**జగ్గయ్యపేట, నవభూమి సెప్టెంబర్ 17(నవభూమి):** జగ్గయ్యపేట పట్టణం,ఉక్కు కళా వేదికలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు చిన్నప్పటి నుంచి మన పెద్ద వారు చెప్పున్నట్లు గా ఉంటాడటానికి ఇల్లు, తినడానికి ఆహారం, కట్టుకోడానికి బట్టలు అందించడం మన ప్రభుత్వ భాధ్యత అని, ఇంకా కొన్ని లక్షల మంది ప్రజల కుటుంబాలు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నారని వారందరికీ ఇల్లు అందించాలనే ఉద్దేశమే ఈ ప్రధాన మంత్రి ఆవాస యోజన కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.సచివాలయం సిబ్బంది అందరూ ఎవరైతే పేద ప్రజలు ఇల్లు లేక ఇంకా ఇబ్బంది పడుతున్నారో వారిని గుర్తించి వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇల్లు మంజూరు చేయించాలని రానున్న రెండు సంవత్సరాల కాలంలో దేశ వ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మంది పేద ప్రజలకు ఇల్లు ఇవ్వడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇలాంటి ప్రభుత్వంలో భాగస్వామ్యం అవ్వడం సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పుసాల పుల్లారావు, నకిరికంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, కర్లపాటి జోజి, గింజుపల్లి వెంకటరావు,సీనియర్ నాయకులు మైనేని రాధ,మున్సిపల్ కమిషనర్ రామ్మోహన రావు,అధికారులు, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్-2024లో పాల్గొన్న

# మంత్రి గొట్టిపాటి రవికుమార్

◆ దేశానికి ఎనర్జీ స్టోరేజ్ క్యాపిటల్‌గా ఏపీని మార్చుతాం

◆ సౌర, పవన విద్యుత్‌ను ప్రోత్సహిస్తున్నాం

◆ మూడో విడత విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తున్నాం

◆ ప్రజలకు నిరంతరాయ విద్యుత్ ను అందించడమే ప్రభుత్వ లక్ష్యం




**అమరావతి, సెప్టెంబరు 17 ( నవభూమి)** విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 'రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్-2024'లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులతో చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలు, మానవ వనరుల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ.. ఏపీలో పునరుత్పాదక విద్యుత్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ ను అందించడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తాము కీలక లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను అందుకునే దిశగా సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ లో ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. దీనితో పాటు విద్యుత్ స్టోరేజి సాంకేతికత కూడా వినియోగిస్తామన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం 3.0 సంస్కరణలను అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్ స్టోరేజి విధానంపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు. విద్యుత్ స్టోరేజికి ఆంధ్రప్రదేశ్ ను కేరాఫ్ అడ్రెస్ గా నిలిపే లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ను ఎనర్జీ క్యాపిటల్‌గా గుర్తింపు తీసుకొస్తామన్నారు. దీనికోసం పెద్ద ఎత్తున బ్యాటరీ స్టోరేజి విధానం, పంప్డ్ హైడ్రో స్టోరేజి, ఇతర అభివృద్ధి చెందిన విద్యుత్ స్టోరేజి సాంకేతికతను వినియోగిస్తామని చెప్పారు. రూఫ్‌టాప్ సోలార్, డీ- సెంట్రలైజ్డ్ మైక్రో గ్రిడ్ల ఏర్పాటుతో విద్యుత్ ఉత్పత్తిని ప్రజలకు మరింత చేరువ చేసి, క్షేత్రస్థాయిలో ఇంధన భద్రత పెంచుతామని వివరించారు.

# కూటూరూ పంచాయతీలో ఘనంగా ప్రారంభమైన స్వచ్ఛత హి సేవ కార్యక్రమం





**కూనవరం నవభూమి న్యూస్ : -** మండలంలోని కూటూరూ పంచాయితీ లో సర్పంచ్ బొగ్గ వెంకమ్మ ఆధ్వర్యం లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ప్రారంభం అయింది. సర్పంచ్ మాట్లాడుతూ ఈ రోజు నుండి అక్టోబర్ 1 వ తేదీ వరకు గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లు జరుగుతాయి అని, ప్రజాలు అందరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలి అని తెలియచేస్తూ, ప్రజలు విద్యార్దులు అందరూ మానవ హారం గా ఏర్పడి పంచాయతీ అంత ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెదర్కూరు ఎంపీటీసీ దర్మల అమ్మాజీ, కార్యదర్శి శ్రీనివాస రావు, స్కూల్ టీచర్ ఆనంద్, సచివాలయ సిబ్బంది, ఆశ లు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 17 (నవభూమి):** మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకై మనమందరం కృషి చేయాలని కేజీబీవి ప్రిన్సిపల్ శైలజ, విద్య కమిటీ చైర్మన్ భీమన్న అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో నందవరం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో మంగళవారం రోజున అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ శైలజ చేపట్టారు. స్కూల్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శైలజ మాట్లాడారు. కేజీబీవీ విద్యా కమిటీ చైర్మన్ భీమన్న మాట్లాడుతూ, మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకై మనమందరం కృషి చేద్దామని విద్యార్థినీలకు, ఉపాధ్యాయినీలకు, సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు మొక్కలకు నీరు అందించి వాటిని రక్షించి మనమందరము కలిసి మొక్కలను పెంచి స్కూల్ ఆవరణ ఆహ్లాదకరంగా ఉంచాలన్నారు. నువ్వు పెంచే ఈ మొక్క స్కూలుకు రాబోయే మీ చెల్లెమ్మలకు నీడని, ఆరోగ్యాన్ని అందించాలని విద్యార్థినీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సి. భీమన్న, ఎ పివో శ్రీనివాసులు, టి ఎ సువర్ణ లత, ఫీల్డ్ అసిస్టెంట్ శివ, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# తెలుగు తమ్ముళ్లకు అండగా ఎమ్మెల్యే ఏలూరి

- వైసిపి పాలనలో టిడిపి కార్యకర్తలపై వేధింపులు
- నియోజకవర్గ వ్యాప్తంగా 50 కి పైగా అక్రమ కేసులు
- అనుక్షణం కార్యకర్తల్లో ధైర్యం నింపిన ఎమ్మెల్యే ఏలూరి



**అమర్‌రావతి,పర్చూరు, సెప్టెంబర్ 17 (నవభూమి)** ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కొండంత అండగా నిలుస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో పర్చూరు నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లే లక్ష్యంగా ఆటవిక పాలన సాగింది. ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న వైసిపి అధికారం మదంతో ఆరు మండలాల్లోని వందలాది మంది కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. దీంతో వందలాదిమంది కార్యకర్తలు ఆయా కుటుంబాలు నిద్రలేని రాత్రులు గడిపిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఆ సమయంలో ఆయా కుటుంబాలకు నేనున్నానని"సాంబన్న" ధైర్యం కల్పించి అనుక్షణం కార్యకర్తలను అప్రమత్తం చేస్తూ ఆయా కుటుంబాలకు పెద్దన్నగా నిలిచారు. అనేక కేసులను న్యాయపరంగా ఎదుర్కొని అక్రమ కేసులను తేట తెల్లం చేశారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి ఇబ్బందులకు గురిచేయాలని చూసినా ఎక్కడ కూడా వెనక్కు తగ్గలేదు. కార్యకర్తలకు కష్టం వస్తే క్షణం కూడా ఆగకుండా ఎమ్మెల్యే ఏలూరి కదిలి వచ్చారు. గత వైసిపి ప్రభుత్వ పెద్దల నిర్వాకం,అధికారుల దాసోహంతో వైసీపీ చోటా మోటా నాయకుల ప్రోద్భలంతో నాయకులు కార్యకర్తలు అనే తేడా లేకుండా ఎక్కడికక్కడ కేసులు నమోదు చేయించారు. అక్రమ కేసులకు వెరవకుండా.. నేనున్నానంటూ ముందు వరుసలో నిల్చుని సాంబన్న పోరాటం సాగించారు. ఆటవిక పాలనలో ఇబ్బందులు పడి అనేక కేసులు ఎదుర్కొంటూ కుటుంబాలకు దూరంగా గడుపుతున్న అనేక మందిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన సాంబన్న అధికారం వచ్చిన వెంటనే అధికార మదంతో నమోదు చేసిన అక్రమ కేసుల చిట్టాను విప్పారు. పూర్తి సాక్షాదారాలతో అక్రమ కేసుల గుట్టురట్టు చేశారు. ఇందుకోసం క్యాంపు కార్యాలయంలో న్యాయ నిపుణులతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి కేసుల పరిష్కారానికి ప్రతినిత్యం ఎమ్మెల్యే ఏలూరి పర్యవేక్షిస్తున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి కేసుల పురోగతిపై సమీక్షిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా...50కి పైగా వందలాది మందిపై కేసులు పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 50 పైగా కేసులు నమోదు చేసి వందలాదిమంది కార్యకర్తలను కేసుల్లో ఇరికించారు. నియోజకవర్గంలోనే పర్చూరు మార్చూరు, కారంచేడు,ఇంకొల్లు , చిన్నగంజాం, యద్దనపూడి మండలాల్లోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి పగలు రాత్రి తేడా లేకుండా స్టేషన్ల చుట్టూ తిప్పి వేధింపులకు గురి చేశారు. అనేకమంది ముఖ్య నేతలను నిర్బంధించి రాక్షసానందం పొందారు. ఆ సమయంలో ప్రభుత్వ అరాచకాన్ని తిప్పికొడుతూ...కార్యకర్తలకు నేనున్నానంటూ కొండంత ధైర్యాన్ని అందించారు. ఎన్ని కేసులు నమోదు చేసిన ఎంత వేధించిన..తలొగ్గే పరిస్థితి లేదని వెనకడుగు వేయబమని స్పష్టం చేశారు. కేసుల పరిష్కారమే లక్ష్యంగా అడుగులు వైసిపి రాజకీయ కక్షలో భాగంగా అరాచకాలు, దౌర్జన్యాలకు పాల్పడి ప్రతిపక్ష నేతలపై అనేక అక్రమ కేసులు నమోదు చేసింది. ఆ కేసులను ఛేదించి కార్యకర్తలకు ఊరటనిచ్చేలా అనుక్షణం అక్రమ కేసులపై దృష్టిపెట్టారు ఎమ్మెల్యే ఏలూరి. కేసులకు సంబంధించి పూర్తి వివరాలు తెప్పించి, ఆ సంఘటనకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు సాక్ష్యాలు లేకుండా కేసులు నమోదు చేసిన తీరును అధికారుల ముందు ఉంచారు. సుమారు 50 పైగా నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారు. వీటిలో 25 కేసులు సైతం అక్రమ కేసులుగా తేలిపోవడంతో వాటిని తొలగించేలా ఎమ్మెల్యే ఏలూరి చొరవ చూపారు. మిగిలిన కేసులపై సైతం సమగ్ర సమాచారాన్ని సేకరిస్తూ, వాటిని సైతం కొట్టివేశాలా చర్యలు తీసుకుంటున్నారు.

# విజయవాడలో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌ను జయప్రదం చేయండి

**కోసిగి. సెప్టెంబర్17 (నవభూమి )** ఈ నెల 20వతేది నుండి మూడు రోజుల పాటు జరిగే విజయవాడలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి రాజు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరియు రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని పాలకులు నిరుద్యోగులను మోసం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైపల్యం చెందారని ఆయన విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ వ్యక్తులకు అప్పజెప్తూ ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతూ నిరుద్యోగ దేశంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టిడిపి మరియు వైసిపి ప్రభుత్వాలు నిరుద్యోగులతో దోబూచులాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి మరియు వైసిపి వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో లక్షల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయని లెక్కలు చెప్పి ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తూ నిరుద్యోగుల ఓట్లను కొల్లగొడుతూ తీరా అధికారం చేపట్టిన తర్వాత వారి చెప్పిన లెక్కలను ఎవరు భర్తీ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. నిరుద్యోగుల పట్ల పాలకుల ద్వంద్వ వైఖరిని వెలుగెత్తి చూపుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువతకు విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని ఆ బాధ్యతను పాలకుల విస్మరిస్తున్నారని ఆయనఅన్నారు. కావున పాలకుల విధానాలను ఎండ కడుతూ యువతలో చైతన్యం కల్పించడం కోసం విజయవాడలో రాష్ట్రస్థాయి వర్క్ షాపు నిర్వహించడం జరుగుతుందని ఈ వర్క్ షాప్ కు మండలం నుండి ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు వీరేష్, రాజు, యేసు, ఖాలందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# నందవరంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 17 (నవభూమి):** నందవరం మండల కేంద్ర గ్రామ పంచాయతీలో మంగళవారం స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్థానిక ఎంపీయుపియస్ ఉర్దు పాఠశాలయందు గ్రామ సర్పంచు సావిత్రమ్మ, ఏవో కృష్ణమూర్తి, అధ్వర్యంలో స్వేచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమం నిరవహించారు. ఈ కార్యక్రమానికి తెదేపా మండల నాయుకులు దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజు దేశాయ్, ఉపాధ్యాయులు, సచివాలయం అధికారులు మరియు విద్యార్థులతో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురురాజ్ దేశాయ్, మాట్లడుతూ ప్రతియొక్క విద్యార్థి ఇప్పటినుండే స్వచ్ఛతను అలవరచుకోవాలి, విద్యతోపాటు పరిసరాల పరిశుద్యతలను కూడ బాద్యతగా తీసుకుని మనం నివశించే పరిసరాలను మనగ్రామాన్ని పరిశుభ్యంగా ఉంచుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది , మాజీ సర్పంచు రామన్న గౌడ్, హెచ్ఎం లక్ష్మీనారాయణ , ఉపాధ్యాయులు, మరియు తోట పాండు, కె శివ, డానియల్, పాఠశాల విద్యాకమిటి చైర్మన్ శివ, దేశాయ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని జన్మదిన సందర్భంగా జగ్గయ్యపేట న్యాయవాదుల సంబరాలు



**జగ్గయ్యపేట , నవభూమి , సెప్టెంబర్ 17:** నరేంద్ర దామోదర్ దాస్ మోడీ 74వ జన్మదిన సందర్బంగాజగ్గయ్యపేట కోర్ట్ ఆవరణలో న్యాయవాదులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలోభారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది విశ్వ గురు స్దానం చేరుకోవాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సత్య శ్రీనివాసరావు, గుంటక లక్ష్మి నారాయణ, అన్నెపాగ ప్రఫుల్ల శ్రీకాంత్, శ్రీనివాసగౌడ్, కృష్ణం రాజు, బూడిద నరసింహ రావు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య పరిష్కరించాలని ఐటీడీఏ పీఓకీ వినతి పత్రం అందజేత

**కూనవరం నవభూమి న్యూస్ :-** మండలంలోని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఐ టీ డి ఏ పి ఓ అపూర్వ భరత్ ని కలిశారు. సీపీఎం పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు గోదావరి వరదల వల్ల మండలంలోని కొన్ని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. 40 అడుగులు గోదావరి వస్తే తమ గ్రామాల్లో కరెంటు ఉండటం లేదని అన్నారు. చిన్నర్కూర్ గ్రామం నుండి రేగుల పాడు గ్రామం వరకు ఆర్ అండ్ బీ రోడ్డు మీదుగా స్తంబాలు వేసి కరెంటు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, ఎంపీటీసీ అమ్మాజి, సర్పంచ్ నాగమణి, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కోటమిట్ట యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం

## అన్నదానం కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కోటమిట్ట యూత్ సభ్యులు





**నెల్లూరు, సెప్టెంబర్ 17, (నవభూమి)::** మమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా నెల్లూరు నగరంలోని కోటమిట్ట యూత్ ఆధ్వర్యంలో ఈద్- మీలాద్- ఉన్- నబి భక్తిశ్రద్ధలతో నిర్వహించి.. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం యుసిఫియా మజీద్ డౌన్ లో భారీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోటమిట్ట యూత్ సభ్యులు మాట్లాడుతూ ఈద్- మీలాద్- ఉన్- నబి సందర్భంగా గత ఏడు సంవత్సరాల నుంచి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని.. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా సుమారు 1000 మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ అన్నదానం కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అల్లా ఆశీస్సులతో రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# వరద బాధిత రైతులకు తక్షణం సహాయం అందించండి

**హనుమాన్ జంక్షన్-నవభూమి: :** గన్నవరంలోని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు క్యాంపు కార్యాలయంలో మంగళవారం రంగయ్య అప్పారావుపేట తెలుగుదేశం నాయకులు లింగం శ్రీధర్, పరుచూరి రామకృష్ణ కలిసి రంగయ్య అప్పారావుపేట రోడ్డు, ప్యాచ్ వర్క్ గురించి, రంగయ్య అప్పారావుపేట వరద బాధిత రైతులకు తక్షణం అందాల్సిన సహాయం గురించి గ్రామంలో మంచినీటి సరఫరా, డ్రైనేజ్, పారిశుధ్య, అప్పారావుపేట పంచాయతీ ఏర్పడి నాలుగు దశాబ్దాలు అయిన ఇంతవరకు రెవెన్యూ లేదని, గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా లేదని శాసనసభ్యులకు యార్లగడ్డ వెంకట్రావుకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.



# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత



**కోసిగి సెప్టెంబర్17 (నవభూమి )** మేజర్ గ్రామపంచాయతీ అయిన ,కోసిగి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని కోసిగి మేజర్ గ్రామ సర్పంచ్ కుమారి అయ్యమ్మ అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం నుండి వైయస్సార్ సర్కిల్ వరకు స్వచ్ఛ సేవ అనే కార్యక్రమం ద్వారా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అయ్యమ్మ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల దగ్గర పరిశుభ్రంగా ఉంచుకోవాలని మన చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యం బాగా ఉంటుందని అన్నారు. కోసిగి ప్రజలు ప్లాస్టిక్ కవర్లు , వ్యర్థ పదార్థాలు వాడడం తగ్గించాలని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. గౌరవ ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ తెచ్చిన స్వచ్ఛభారత్ అనేటువంటి కార్యక్రమం ద్వారా పలు కాలనీలో క్లీన్ అండ్ గ్రీన్ చేయిస్తామని స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, భరద్వాజ శెట్టి ఎంపిటిసి రాజు, కొండగేని వీరారెడ్డి, జ్ఞానేశ్ వక్రాని వెంకటేసులు. మహాదేవా, నాయకులు మాణిక్య రాజు ,రాజేష్ పంచాయతీ సిబ్బంది ఉపాధ్యాయులు బాలికల హైస్కూల్ విద్యార్థినీ లు పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 16 బాక్స్‌ల కర్ణాటక మద్యం పట్టివేత: ఇద్దరు అరెస్ట్



**కోసిగి. సెప్టెంబర్17 (నవభూమి )** కోసిగి సీఐ మంజునాథ్ ఉత్తర్వుల మేరకు దాడులు నిర్వహించి 16 బాక్స్ ల కర్ణాటక అక్రమ మద్యం పట్టుకొని ఇద్దరిని అరెస్ట్ చేసిరిమాండ్ కు తరలించినట్లు కోసిగి ఎస్సై చంద్ర మోహన్ తెలిపారు. మంగళవారం నాడు వారిని అరెస్టు చూపిస్తూ మీడియా ముందు ఉంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం కోసిగి మండలం అగసనూరు గ్రామ సమీపంలో గల సాతనూరు పంప్ హౌస్ దగ్గర గ్రామానికి చెందిన హనుమేష్ మరియు గోవిందుడు అను ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న మొత్తం(1536) 16 బాక్సుల కర్ణాటక మద్యం ఓసి 90 ఎం.ఎల్ టేట్రా ప్యాకెట్లను స్వాధీన పరుచుకుని అరెస్టు చేసి అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్లు ఎస్సై తెలిపారు.

# కోసిగిలో జాతీయ నులిపురుగుల నివారణ దినం

**కోసిగి. సెప్టెంబర్17 (నవభూమి )** కోసిగి తోపాటు మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరుపున మంగళవారం నాడు జాతీయ నులిపురుగుల నివారణ దినం జరపడం జరిగింది. ఆయా గ్రామాలలో సంబంధించిన ఆరోగ్య సిబ్బంది హాజరై పిల్లలకు చేతి శుభ్రత అలాగే నులిపురుగుల నివారణ దినం యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేసి, మధ్యాహ్నం భోజనం చేసిన అర్థగంట తర్వాత పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగినది .కోసిగి మండలంలో 22 వేల 878 మంది పిల్లలు గాను ,22 వేల 192 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగినది .మొత్తం 97% జరిగినది .మిగిలినది మాపపు దినము అనగాఈ నెల 25 తేదీన మిగతా పిల్లలకు మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు , ఎంఎల్ హెచ్పీలు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయడం జరిగినది.

# ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట,నవభూమి , సెప్టెంబర్ 17:** తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను సారం మంగళ వారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి , మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ పాల్గొని ప్రజల వద్ద నుంచి వారు అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలివస్తున్న జనం తమ సమస్యలను ఏ కరువు పెడుతున్నారు.కేవలం వినతి పత్రాలు తీసుకోవడంతోనే తమ బాధ్యత తీరినట్లుగా భావించకుండా సంబంధిత అర్జీలను ఆయా శాఖలకు పంపి వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు భారీగా తరలివస్తున్నారన్నారు.

# ఘనంగా పెరియార్ 146వ జయంతి



**తిరువూరు, సెప్టెంబర్ 17(నవభూమి):** “ఒక సాధారణమైన రాయిని మంత్రోచ్చారణ చేసి దేవునిగా మార్చగలిగిన మీరూ. అంటరాని వారీగా అస్పృశ్యులుగా ఉన్న దళితులను మీ మంత్రోచ్చారణ ద్వారా అగ్ర వర్ణాలుగా మార్చవచ్చు కదా” అని అడిగిన గొప్ప జ్ఞానీ మహా తత్వవేత్త యుగపురుషుడు మానవతావాది పెరియార్ 146 వ జయంతి వేడుకను మారబత్తుల గోపాల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ ఆధ్వర్యం లో పెరియార్ చిత్రపటానికి పూల మాలలు వేసి, పెరియార్ యొక్క జీవిత విశేషాలను తెలియచేస్తూ ఘనం గా నిర్వహించారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 17 (నవభూమి):** నందవరం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో నందవరం గ్రామానికి చెందిన మాదిగ బండారి తిప్పరాజును కుల వివక్షత చూపి కులం పేరుతో దూషించిన టీ స్టాల్ యజమాని వినోద్ కుమార్ పై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ సెప్టెంబర్ 12వ తారీఖున ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మాదిగ బండారి తిప్పరాజు,అతని కుమారుడు ఇసాక్ టీ స్టాల్ నిర్వాహకుడు వినోద్ కుమార్ దగ్గరికి టీ తాగడానికి వెళ్లారు. హోటల్ నిర్వాహకుడు వీరికి ప్లాస్టిక్ గ్లాసులో టీ ఇచ్చి,ఇతరులకు గాజు గ్లాసులో టీ ఇచ్చి కులావివక్షత చూపించారని ప్రశ్నించారు.వారు ఇలా ఎందుకు చేశారని ప్రశ్నిస్తే.మీరు తక్కువ కులం వారు,అంటరాని వారు అని కులం పేరుతో దూషించాడు అని బాధితుడు తిప్పరాజు ఫిర్యాదు మేరకు టీ స్టాల్ నిర్వాహకుడు వినోద్ కుమార్ పై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేశామని అన్నారు.

# విశ్వకర్మ జయంతి వేడుకలు ప్రారంభం



**మాడుగుల సెప్టెంబర్ 18 నవభూమి** విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం మడుగులలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం లో ప్రారంభమయ్యాయి.మాడుగుల శ్రీ మోద కామాక్షి స్వర్ణ కార సంఘం మరియు విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరగనున్నాయి.ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17 నుండి 5 రోజులు పాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.కావున భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని సన్నిదిలో ఘనంగా అన్న సమారాధన

**మాడుగుల సెప్టెంబర్ 18 నవభూమి** మాడుగుల లో నవరవీధి జవాది గెడ్డలో శ్రీ వినాయక సేవా సంఘం వారి ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన మంగళవారం నిర్వహించారు.అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానం మానసిక శక్తి సిద్ధించడం తో పాటు సేవ దృక్పథం బలపడుతుందని వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి తో పూజలు జరుపుకుంటూ లోక రక్షణ కోసం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని ఆ గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకున్నారు.గ్రామాల్లో యువత కలిసికట్టుగా ఉంటూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానం చేయడం ద్వారా ఆకలి తీర్చుకున్న భక్తులు ఎంతో సంతృప్తి చెందుతారని అందుకే గత కొన్నాళ్ల గా మాడుగుల పరిసర ప్రాంతాల వారు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని , హిందూ ధర్మం లో ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పని మరొకటి లేదని భావిస్తున్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 1500 మంది గ్రామస్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.





# గంజాయితో పట్టు బడిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు



**మాడుగుల సెప్టెంబర్ 18 నవభూమి** మాడుగుల మండలం లోని ముకుంద పురం గ్రామంలో గంజాయితో పట్టుబడ్డ వ్యక్తి ని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు.పోలీస్ వారికి వచ్చిన సమాచారం మేరకు ముకుంద పురం గ్రామం లో పోలీసులు సాయంత్రం 4 గంటల సమయం లో వెహికల్ చెక్ చేయడం జరిగింది.పాడేరు నుంచి వడ్డాది వైపు ఒక వ్యక్తి లగేజ్ బ్యాగ్ తో నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో అనుమానం మేరకు అతన్ని ఆపి బ్యాగ్ వెతికి చూస్తే 4 కేజీ ల గంజాయి దొరికింది.అనంతరం అతన్ని అరెస్ట్ చేసి గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.అతనిది సత్య సాయి జిల్లా పేరు రాజేష్ అని అతన్ని అరెస్ట్ చేసామని సోమవారం రాత్రి పోలీస్ లు తెలిపారు.

# ఘనంగా పెరియార్ రామస్వామి జయంతి వేడుకలు



**అద్దంకి, సెప్టెంబర్ 17 ( నవభూమి)** అద్దంకి పట్టణంలో అంబేద్కర్ భవనం నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెరియార్ రామస్వామి 145 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాలతో పాటు పలు పార్టీల సమన్వయకర్తలు పాల్గొని పెరియార్ రామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ సమన్వయకర్త జోసఫ్ మాట్లాడుతూ రామస్వామి కులాల ఆదిపత్యం పై పోరాటం చేశాడని అన్నారు. అనంతరం జై భీమ్ రావు భారత్ పార్టీ సమన్వయకర్త హేబేలు మాట్లాడుతూ మనువాద శాస్త్రానికి వ్యతిరేకంగా పెరియార్ రామస్వామి ఉద్యమించాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# 30 వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు: ఎంపీడీవో సురేష్ బాబు

**మేదరమెట్ల, సెప్టెంబర్ 17 ( నవభూమి )** మేదరమెట్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు పాల్గొన్నారు. విద్యార్థులచే స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్ బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 30వ తేదీ వరకు కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.గ్రామాలలో పారిశుధ్య పనులు నిర్వహించబడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలిసమ్మ, ఉప సర్పంచ్ మన్నే దుర్గారావు, పంచాయతీ సెక్రటరీ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ పాల్ దినకర్‌కు మాతృవియోగం

### - సంతాపం తెలిపిన నాయకులు



**కౌతాళం, సెప్టెంబర్ 17(నవభూమి న్యూస్):** కౌతాళం మేజర్ పంచాయతీ సర్పంచ్ పాల్ దినకర్ తల్లి ఆదెమ్మ సోమవారం రాత్రి తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న వైసీపీ యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి ఆదేమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సర్పంచ్ పాల్ దినకర్ కు భరోసానిచ్చారు.నివాళులు అర్పించిన వారిలో వైసీపీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి, కో ఆప్షన్ మెంబర్ మాబు సాబు, పిఏ వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి,ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, సత్యప్పస్వామి, వెంకటరమరాజు, వడ్డే రాముడు, సమద్,చెరుకూరి అనిల్ కుమార్, శ్రీశైలం, వాహిద్ బాషా, వైస్సార్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రాజా అహ్మాద్ కు పరామర్శ

### - యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న వైసీపీ యువ నాయకుడు ప్రదీప్ రెడ్డి



**కౌతాళం, సెప్టెంబర్17(నవభూమి న్యూస్):** గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ముస్లిం, మైనారిటీ నాయకుడు రాజహ్మద్ ను వైఎస్ఆర్సిపి యువ నాయకులు వై. ప్రదీప్ రెడ్డి మంగళవారం ఇంటికి వెళ్లి పరామర్శించి యోగి క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారని, తెలిసి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకలాపాలలో ధైర్యంగా పాల్గొనే వ్యక్తి, అనారోగ్యంతో బాధపడడం చాలా బాధాకరమన్నారు. పార్టీ ఎప్పుడు మీకు, మీ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్న తమను సంప్రదించాలన్నారు. పరామర్శించిన వారిలో వైసీపీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి, కో ఆప్షన్ మెంబర్ మాబు సాబు, పిఏ వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకుడు సత్యప్పస్వామి, స్కూల్ మాజీ చైర్మన్ వడ్డే రాముడు, మైనార్టీ నాయకులు సమద్, చెరుకూరి అనిల్ కుమార్, శ్రీశైలం, వాహిద్, రామకృష్ణ, వైస్సార్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల పుష్కరిణిలో వైభవంగా అనంత పద్మనాభవ్రతం చక్రస్నానం

తిరుమల : తిరుమల(%ుతీఱబమ్ఖశ్రీఖ%) శ్రీవారి పుష్కరిణిలో అనంత పద్మనాభవ్రతం సందర్భంగా చక్రస్నానాన్ని (%జప్ట్రుఎతీఖంఖుఖుఎ%) శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతి ఏటా భాద్రపద శుక్ల చతుర్దశి నాడు దేశవ్యాప్తంగా ఉన్న 108 వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ పండితులు వివరించారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, ఆనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో పూజలు అనంతరం సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకెళ్లి వరాహస్వామి ఆలయం వద్ద ఉన్న స్వామి పుష్కరిణిలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేసి చక్రస్నానాన్ని నిర్వహించారు.

# గాడి తప్పిన రవాణా శాఖ

- స్లాట్ బుక్ చేసుకున్న వారి టైం మాత్రం గం 10:00 ని.ల నుండి ప్రారంభం
- అధికారులు ఆఫీసుకు వచ్చేది గం11.40కు
- లైసెన్స్ లు కోసం పడిగాపులు
- పిలిచినపుడు ఆలస్యం అయితే వారి పని గోవింద!
- ఆఫీసులో ప్రవేటు వ్యక్తుల హల్ చల్ ఎక్కువ!?








**ఒంగోలు, ప్రకాశం జిల్లా, సెప్టెంబర్ 18, నవభూమి :** ఆ శాఖ పని తీరే వేరు. కార్యాలయానికి ఉదయం పది గంటలకు రావాల్సిన అధికారులు దగ్గర దగ్గరగా 12 గంటలకు వచ్చి మధ్యాహ్నం భోజనానికని 2 గంటలకే తిరిగి వెళ్తారని, ఈ రెండు గంటల్లోనే హడావిడి చేపించి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కొందరు ఆవేదన చెందుతున్నారు. ఇలా చేస్తేనే ప్రజల దగ్గర సులభంగా వసూళ్ళు చేయవచ్చనే భావనతో వారు వ్యవహరిస్తున్నారని కొందరు విమర్శలు చేస్తున్నారు. అధికారులు వచ్చేలోపు ఏజెంట్లు, హెూంగార్డులు వాళ్ళు చెయ్యాల్సిన పనులు చేసి ఉంటారు. కాని బయట మాత్రం ప్రజలు అధికారుల రాక కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంత ఆలస్యంగా వచ్చిన అధికారులు పిలిచిన సమయానికి ఒకవేళ ప్రజలు ఉండక పోతే వాళ్ళకు సినిమా చూపిస్తారని భయపడి కనీసం టీ త్రాగడానికి కూడా బయటకు వెళ్ళలేని పరిస్థితి నెలకొని వుందని కొందరు చెవులు కొరుక్కుంటున్నారు. ఈ పరిస్థితి మన ప్రకాశం జిల్లా ఒంగోలు రవాణాశాఖ కార్యాలయంలో ప్రతి రోజు కనిపిస్తుంది. డ్రైవింగ్ లైసెన్స్, వాహన లైసెన్సుల కోసం ఆన్ లైన్ లో ఉదయం 10:00 నుండి ప్రారంభం అవుతుంది. అందరూ దాదాపుగా ఉదయమే పెట్టుకుంటారు. రవాణా శాఖ అధికారులతో పని కాదు, వాళ్ళ దగ్గరికి ఉదయాన్నే అరగంట ముందుగానే వెళ్ళి వుండాలని ఇంటి దగ్గర నుండి బయలు దేరి బ్రేక్ ఇన్ స్పెక్టర్ దగ్గరకు వస్తే వారు సుమారుగా 12 గంటల వరకు రారు. అక్కడ సిబ్బందిని అడుగు దామంటే భయం. దీంతో ప్రజలు అట్లాగే పడిగాపులు గాస్తున్నారు. పది గంటలకు రావాల్సిన బ్రేక్ ఇన్ స్పెక్టర్ లు, ఆర్టీవోలు పలువురు సిబ్బంది తీరిగ్గా కార్లలో 11:40 కి ఒకొక్కరు రావడం కనిపిస్తుంది. వాళ్ళు ఆ టైంకు వస్తారని తెలిసే డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ మాత్రం అందరూ వచ్చారా అని చరవాణి ద్వారా కనుక్కుంటారేమో పాపం వారికంటే మరో 15 నిముషాలు ఆలస్యంగా వస్తారు. రాగానే సిబ్బంది హడావుడి అంతా ఇంతా కాదు. రవాణా శాఖ సిబ్బంది కంటే ప్రైవేటు వ్యక్తులు ఏజెంట్లు కార్యాలయంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారుల తీరుతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మేము చాలా దూరం నుంచి రావడం ముందుగా ఎదురు చూడటం ఎందుకని, ఆ స్లాట్ ఏదో గవర్నమెంట్ వారే టైం మార్చి 12 గంటల నుండే ప్రారంభిస్తే సరిపోతుంది కదా అని అడగలేక గుస గుస లాడుచున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, ప్రజలకు వేగవంతంగా పని అయ్యే లాగా చూడాలని కోరుతున్నారు.

# ఏపీలో విన్-విన్ విధానం - గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్: సీఎం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి / గుజరాత్, సెప్టెంబర్ 17 ( నవ భూమి )** గుజరాత్ రాష్ట్రంలో ఉత్తమ పారిశ్రామిక విధానాలు అమలు చేయడం ద్వారా పలు ప్రాజెక్టులు సాధించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు ద్వారా క్లీన్ ఎనర్జీ సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

గుజరాత్లోని గాంధీనగర్లో జరిగిన గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్లో చంద్రబాబు మాట్లాడారు.

ఏపీలో విన్-విన్ విధానంలో భూసమీకరణ జరుగుతుందని, సంస్థలకు అవసరమైన అనుమతుల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. గుజరాత్ ఆవిష్కరణల విషయంలో కంపెనీలకు సహకారం అందిస్తామని, సౌర, పవన హైబ్రిడ్ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు ఇస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 4వ గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిపై భేటీలో పాల్గొని ప్రసంగించారు. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, ఆర్థిక సంస్కరణలకు ముందు వృద్ధిరేటు సాధారణంగా ఉండేదన్నారు. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారత్ వాసి ఉంటున్నారని, ప్రతి నలుగురు భారత ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగురాష్ట్రాల వ్యక్తి అని తెలిపారు. ఐటీ ప్రవేశపెట్టినప్పుడు విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రెవల్యూషన్ మొదలైందన్నారు. గతంలో విద్యుత్ కోతలు తీవ్రంగా ఉండేవన్న సీఎం, విద్యుత్ రంగంలో గణనీయమైన సంస్కరణలు వచ్చాయని పేర్కొన్నారు. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్‌ను ప్రమోట్ చేయాల్సి ఉందన్న సీఎం, విద్యుత్ బిల్లుల కట్టడికి ఆర్ఈతో పాటు కటింగ్ ఎడ్జ్ సాంకేతికత వాడాలన్నారు. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలని, గ్రీన్ ఎనర్జీ కారిడార్లను సరిగా నిర్వహించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ల ద్వారా నేరుగా ట్రాన్స్‌మిషన్ చేయాలని, మాన్యుఫాక్చరింగ్ ఎకో సిస్టమ్‌ను ప్రమోట్ చేయాల్సి ఉందన్నారు.

క్లీన్ ఎనర్జీ ప్లాంటుల ఏర్పాటుకు పెట్టుబడిదారులను ఆకర్షించాలన్నారు. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్దఎత్తున ఉపాధి కల్పన జరుగుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉత్తమ పారిశ్రామిక విధానాలు అమలు చేస్తున్నామన్న చంద్రబాబు, వీటి ద్వారా ఏపీకి పలు ప్రాజెక్టులు సాధించామని గుర్తు చేశారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉందని, గ్లీన్ ఎనర్జీ సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి ఉందని